సాక్షి
శ్రీకాకుళం
శుక్రవారం । 27 । జనవరి । 2023



వేడుకగా శ్రీపంచమి పూజలు

శ్రీ పంచమి పూజలు వైభవంగా జరిగాయి. చిన్నారులు అక్షరాభ్యాసం చేశారు.

- 8లో



ఉత్తమ సేవలకు గుర్తింపు

ఉత్తమ ఉద్యోగులకు గుర్తింపు దక్కింది. గణతంత్ర వేడుకల్లో ప్రశంసా పత్రాలు అందించారు.

- 8లో

108లో సుఖ ప్రసవం

మందస: మండలంలోని బసవసాయి పంచాయతీ కొంటాసాయి గ్రామానికి చెందిన సవర దాలమ్మకు మందస 108 అంబులెన్స్ సిబ్బంది సుఖ ప్రసవం చేశారు. దాలమ్మకు గురువారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. ఆమెను పలాస సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గం మధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో సిబ్బంది ఉప్పాడ గోపాలకృష్ణ, ఎన్.ఆనంద రావు సమయ స్ఫూర్తితో డెలివరీ చేశారు.

న్యూస్‌రీల్

ఉపాధి రంగంలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కోటబొమ్మాళి: నిరుద్యోగులకు ఉపాధి రంగంలో పలు అంశాలకు సంబంధించి ఉచిత శిక్షణ పొందేందుకు ఈ నెల 30న రాజాంలో ఇంటర్వ్యూలు ఏర్పాటు చేసినట్లు నాగావళి స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ కె.శశిధర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, కారు డ్రైవింగ్, మొబైల్ రిపేరింగ్, లేడీస్ టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ఉచిత శిక్షణతో పాటు,ఉచిత హాస్టల్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి పాసైన 18–40 మధ్య వయసు గల నిరుద్యోగులు విద్యార్హత, ఆధార్‌కార్డు, రేషన్ కార్డులతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని, 9989953145 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

రథసప్తమి ప్రధాన ఉత్సవ అధికారిగా సురేష్‌బాబు



సీఎఫ్‌ఓ సురేష్‌బాబుకు ఆదిత్యుని జ్ఞాపికను అందజేస్తున్న ఈఓ హరిసూర్యప్రకాష్, శంకరశర్మ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి ప్రధాన ఉత్సవ అధికారిగా, దేవదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ ఎంవీ సురేష్‌బాబును నియమిస్తూ దేవదాయ శాఖ కమిషనర్ జవహర్‌లాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 27 అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానున్న రథసప్తమి ఉత్సవం 28వ తేది రాత్రి 10 గంటలతో ముగుస్తుంది. అంతవరకు ఉత్సవ నిర్వహణలో పర్యవేక్షణ బాధ్యతలన్నీ ఈయనే చూడాల్సి ఉంటుంది. తొలిసారిగా అరసవల్లి ఉత్సవానికి రీజనల్ జాయింట్ కమిషనర్ స్థాయి అధికారిని సీఎఫ్ఓగా నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

గిరి యాత్రకు 350 మందితో పోలీసు బందోబస్తు

గార: ఫిబ్రవరి 1 జరగనున్న శాలిహుండం గిరి యాత్రకు 350 మందితో పోలీసు బందోబస్తు ఉంటుందని ఎస్‌ఐ ఎం.మధుసూదనరావు తెలిపారు. యాత్ర ఏర్పాట్లపై గురువారం కొండపై ట్రస్టీ మధురెడ్డి, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. యాత్ర ఏర్పాట్లపై ఎస్పీ జీఆర్ రాధిక ఆదేశాల మేరకు బందోబస్తు ఏర్పాటు జరిగిందన్నారు. రోప్ పార్టీలతో పాటు ట్రాఫిక్ పాయింట్లు, దేవాలయం, క్యూలైన్లు, ఘాట్ రోడ్డు వద్ద పాయింట్లను గుర్తించారు. ట్రస్టీ మధురెడ్డి మాట్లాడుతూ సాయంత్రం సమయంలో పోలీసులు లేకపోతే ఇబ్బందులు తప్పవని, దీనిపై చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సుగ్గు లక్ష్మీనరసింహాదేవి, అచ్యుతరావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆదర్శప్రాయుడు

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను యువత కొనసాగించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి భర్త నాగభూషణరావు జ్ఞాపకార్థం అంబేడ్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను గురువారం ఆవిష్కరించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని అన్నారు. అంబేడ్కర్ చొరవతోనే నేడు మహిళలు చట్టసభలతోపాటు పలు రంగాల్లో పురుషులతో సమానంగా హక్కులు పొందుతున్నారన్నారు. అంబేడ్కర్ విగ్రహ దాతలైన కొత్తూరు జెడ్పీటీసీ కామక భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కామక త్రినాధరావు, కామక దాలయ్యను పలువురు అభినందించారు. అలాగే వసంత పంచమి సందర్భంగా సర్వసతిదేవి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేశారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కొత్తూరు, పారాపురం సర్పంచ్‌లు పడాల కృష్ణవేణి, కుంచాల రత్నాలు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, ఏఎంసీ చైర్మన్ గోగుల మాధవి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, హిరమండలం ఏఎంసీ చైర్మన్ ఏవీ సురేష్, మొజ్జాడ చక్రపాణి, కొత్తూరు దళిత సంఘం నేతలు దుర్గాసి జమయ్య, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామరాజు, లోతుగెడ్డ తిరుపతిరావు, ఎస్‌ఐ మురపాక గోవింద, తహసీల్దార్ పి.బాల, డీటీ బాలకృష్ణ, ఈఓపీఆర్డీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వినువీధిన జాతీయ జెండా ముచ్చటగా ఎగిరింది. జన గళమున జనగణమన గర్వంగా పలికింది. అణువణువునా దేశభక్తి రగిలింది. వాడవాడనా జరిగిన వేడుకల సాక్షిగా జాతి యావత్తూ రాజ్యాంగ స్ఫూర్తిని గుర్తుకు తెచ్చుకుంది. జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో గణతంత్రమే జాతి మంత్రమని వక్తలు స్పష్టం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. నాటి యోధుల త్యాగఫలితమే నేటి స్వాతంత్ర్య భారతమని గుర్తు చేస్తూ సమరయోధులను సత్కరించారు.

గణతంత్రం.. జాతి మంత్రం

- ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం
- జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

శ్రీకాకుళం పాతబస్టాండ్ (పీఎన్ కాలనీ) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ జిల్లాలోని ప్రగతి పనులను వివరించారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి మండలం, తిలారు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు మంత్రి అప్పల రామయ్య, భార్య అప్పలనరసమ్మలను దుశ్శాలువలతో సత్కరించారు. పలు శాఖల వారు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ తిలకించారు. ఈ సందర్భంగా 221 మంది అధికారులు, సిబ్బందికి ఉత్తమ ఉద్యోగులగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళంలోని న్యూ సెంట్రల్ స్కూల్, సంప్రదాయం గురుకులం, కొల్లివలస గురుకులం, ఆర్‌సీఎం లయోలా, నవయుగ చిల్డ్రన్ స్కూల్, నందిగాం అంబేడ్కర్ గురుకులం, రణస్థలం ఎన్ఈఆర్ పాఠశాల, ఐటీడీఏ వసతి గృహం, మెళియాపుట్టి కేజీబీవీ, గార కేజీబీవీ విద్యార్థులు పలు గీతాలకు అందంగా నాట్యం చేశారు. అనంతరం జరిగిన శకటాల ప్రదర్శన అలరించింది. డ్వామా శకటానికి మొదటి స్థానం, ఆర్‌డబ్ల్యూఎస్‌కు ద్వితీయ స్థానం, గృహ నిర్మాణ శాఖ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. నృత్య ప్రదర్శనల్లో గార కేజీబీవీ స్కూల్‌కి మొదటి బహుమతి, కొల్లివలస సంప్రదాయం గురుకులానికి ద్వితీయ స్థానం, రణస్థలం ఎన్ఈఆర్ స్కూల్‌కు తృతీయ స్థానం దక్కాయి. కార్యక్రమంలో ఎస్పీ జీఆర్ రాధిక, జాయింట్ కలెక్టర్లు ఎం.నవీన్, డీఎఫ్ఓ నిషాకుమారి, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, డివిజనల్ రెవెన్యూ అధికారి బొడ్డేపల్లి శాంతి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్. చిత్రంలో ఎస్పీ జి.ఆర్.రాధిక తదితరులు



స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు పాదాభివందనం చేస్తున్న ఎస్పీ జీఆర్ రాధిక. చిత్రంలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్



సాంస్కృతిక ప్రదర్శనలో మొదటి స్థానంలో నిలిచిన గార కేజీబీవీ విద్యార్థుల ప్రదర్శన



రెండో స్థానం సాధించిన సంప్రదాయం గురుకుల విద్యార్థుల ప్రదర్శన



మూడో బహుమతి సాధించిన ఎన్ఈఆర్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన



మనది ప్రగతి పథం: కలెక్టర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో నాయకుల త్యాగఫలమే నేటి గణతంత్ర దేశమని అన్నారు. జిల్లాలో సాగునీటి వనరులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో 6.30 లక్షల ఎకరాలు, రబీలో 70 వేలు ఎకరాలు సాగు చేసేందుకు నీరందించామన్నారు. వంశధార రెండో దశకు గాను ప్రభుత్వం రూ.2407. 79 కోట్లు మంజూరు చేసిందన్నారు. హిరమండలం రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం నిర్మాణా నికి కూడా పరిపాలన ఆమోదం వచ్చిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 38 పథకాలు నిర్మించి, 33,620 ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. ఖరీఫ్, రబీలో ఆర్‌బీకేల ద్వారా 29,166 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ చేశామని, పీఎం కిసాన్, రైతు భరోసా కింద రెండు విడతల్లో 3.10 లక్షల మంది రైతులకు ఆర్థిక సాయం అందించామన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉచిత బీమా కింద 33,997 మంది రైతులకు రూ.33 కోట్లు అందించామన్నారు. 325 మంది రైతులకు రూ.29.23 కోట్ల విలువైన యంత్రాలు రాయితీపై పంపిణీ చేశామన్నారు. ఈ ఏడాదిలో 613 రైతు భరోసా కేంద్రాల ద్వారా 371 కొనుగో లు కేంద్రాలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామన్నారు. వందేళ్ల తర్వాత జరుగుతున్న భూ సర్వే జిల్లాలో సమర్థంగా సాగుతోందన్నారు. జిల్లాలో ని 30 మండలాల్లో 1466 గ్రామాల విస్తీర్ణంలో 9,86,092.82 ఎకరాల్లో రీ సర్వే వేగవంతంగా సాగుతోందని చెప్పారు. మొదటి దశలో 350 గ్రామాల్లో సర్వే చేశామని, రెండో విడతలో 223 గ్రామాల్లో రీ సర్వే చేస్తామన్నారు. మత్స్యకారులపై కూడా ప్రభుత్వం చిత్తశుద్ధి చూపిస్తోందని, ఈ ఏడాది సంప్రదాయ పడవలకు రూ.14.3 కోట్లు, ప్రమాదవశాత్తు మరణించిన 23 మందికి రూ.1.15 కోట్లు అందజేశామన్నారు. 293 మంది ఆక్వా రైతులకు రాయితీపై విద్యుత్ సదుపాయం కల్పించామని చెప్పారు. ఉద్దానం తాగునీటి పథ కం ఈ ఏడాది మార్చి నాటికి పూర్తవుతుందని అన్నారు. రూ.265 కోట్లతో ఉద్దానం ఫేజ్–2 కూడా మంజూరైందన్నారు. ఇంటింటికీ కుళాయి లు కూడా ఏర్పాటవుతున్నాయని తెలిపారు.

జోరుగా నిర్మాణాలు..

జగనన్న కాలనీలకు సంబంధించి 867 పనులకు గాను రూ.102.26 కోట్లు మంజూరయ్యాయని, స్వచ్ఛ భారత్‌లో భాగంగా 664 గ్రామాలను స్వ చ్ఛంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. వైద్య రంగంలో కూడా ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రవేశపెట్టడంతో పాటు 594 విలేజ్ క్లినిక్‌లు, 594 మంది మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించామన్నారు. నాడు నేడు పథకంలో భాగంగా 79 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రూ.51 కోట్లతో ఆధునిక హంగులు ఏర్పాటు చేశామన్నారు. పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. విద్యా రంగానికి సంబంధించి 1,95,368 మంది పిల్లల తల్లుల బ్యాంకు ఖాతాల్లో అమ్మ ఒడి జమవుతోందని, 1247 పాఠశాలల్లో రూ.289.50 కోట్లతో తొలి విడత నాడు–నేడు పనులు జరిగాయన్నారు. రెండో విడతలో 1096 అంగన్‌వాడీ, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో రూ.427 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. విద్యా కానుక, గోరుముద్ద ద్వారా వేలాది మంది ప్రయోజనం పొందుతున్నారని, ఇటీవల అందించిన ట్యాబ్‌లతో ఆధునిక విద్య కూడా అందుతోందని అన్నారు. అలాగే జిల్లాలో జగనన్న కాలనీల నిర్మాణం వేగంగా సాగుతోందన్నారు. 16,550 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన వాటి నిర్మాణానికి కూడా నిధులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణం కూడా జోరుగా సాగుతోందని వివరించారు. రోడ్లు, భవనాల శాఖ, నాబార్డు ద్వారా వంతెనలు, రహదారుల పనులకు రూ.348.45 కోట్లు మంజూరు చేశామని, బలసల రేవు వంతెనకు రూ.87 కోట్లు టెండరులో ఉందని తెలిపారు.



మొదటి బహుమతి సాధించిన జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) శకటం



రెండో స్థానంలో నిలిచిన జలజీవన్ మిషన్ (ఆర్‌డబ్ల్యూఎస్) శకటం



మూడో స్థానంలో నిలిచిన జగనన్న కాలనీలు శకటం(గృహనిర్మాణ సంస్థ)



తం సూర్యం ప్రణమామ్యహం

- నేటి అర్ధరాత్రి నుంచే ఆదిత్యుని క్షీరాభిషేక సేవ
- రథసప్తమికి ముస్తాబైన సూర్యక్షేత్రం

అరసవల్లి: అరసవల్లిలో జరిగే అతి పెద్ద ఉత్సవానికి క్షేత్రం ముస్తాబైంది. ఇక్కడి ఆదిత్య క్షేత్రంలో మాఘ శుద్ధ సప్తమి నాడు నిర్వహించే ప్రఖ్యాత రథ సప్తమి వేడుక నేటి అర్ధరాత్రి నుంచి మొదలుకానుంది. శుక్రవారం అర్ధరాత్రి 12.15 గంటల నుంచి స్వామి క్షీరాభిషేక సేవను అర్చకులు ప్రారంభించనున్నారు. భక్తులు ఎంతగానో ఎదురుచూసే స్వామి నిజరూప దర్శనం కూడా సప్తమి నాడే ఉంటుంది. ఈ అపురూప వేడుకను నిర్వహించడానికి అధికారులు, ఆలయ సిబ్బంది ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. అర్ధరాత్రి 12.30 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు ఆదిత్యుని మూలవిరాట్టుకు క్షీరాభిషేక సేవ నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటల వరకు నిజరూప దర్శనం ఉంటుంది. స్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో అధికారులు ఆ మేరకు ఏర్పాట్లు చేశారు. గర్భాలయం, అంతరాలయం, ధ్వజ స్తంభం, అనివెట్టి మండపం తదితర చోట్ల వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. దేవదాయ శాఖకు చెందిన అధికారులను అదనంగా రప్పించుకుని ప్రత్యేక విధులను ఆలయ ఈఓ వి.హరిసూర్యప్రకాష్ కేటాయించారు.

- క్యూల విషయంలో గత ఏడాది కంటే పటిష్టంగా ఏర్పాట్లు చేశారు.
- ప్రధాన రోడ్డులో బొంపాడ వీధి కూడలి నుంచి దాతలు, రూ.500, క్షీరాభిషేక దర్శన మార్గాలు ప్రారంభం కానున్నాయి.
- ఆలయ పెద్ద తోట, ఇటు ఆసిరితల్లి అమ్మవారి ఆలయం వద్ద చెప్పుల స్టాండ్లు, మరుగుదొడ్లు, పోలీసుల చెక్‌పోస్టులను ఏర్పాటు చేసారు.
- వాహనాల పార్కింగ్‌ను ఆసిరితల్లి అమ్మవారి ఆలయం వద్ద, అలాగే 80 ఫీట్ రోడ్డు వద్ద ఏర్పాటు చేశారు.
- స్థానిక అరసవల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల వద్ద నుంచి ఉచిత దర్శనాల క్యూలైన్ ప్రారంభమై పుష్కరిణి ఆగ్నేయ గేటు లోంచి ప్రత్యేక కంపార్ట్‌మెంట్ల (బాక్సులు) నుంచి ఆలయ ప్రధాన ద్వారం పక్కనుంచి వెళ్లనున్నారు.
- ప్రత్యేకంగా 20 బాక్సులుగా కంపార్ట్‌మెంట్లు సిద్ధం చేసి అందులో తల్లులు పాలిచ్చేలా ఏర్పాట్లు చేశారు.
- ప్రతి క్యూ లైన్ వద్ద దాదాపుగా 12 చోట్ల మరుగుదొడ్లు, 28 పాయింట్లలో తాగునీరు అందేలా చర్యలు చేపట్టారు.
- జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నాలుగు చోట్ల వైద్య శిబిరాలు, ప్రైవేటు ఆస్పత్రులతో పది శిబిరాలు ఏర్పాటు చేశారు. 5 అంబులెన్స్‌లు, ఒక అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండనున్నాయి.
- భక్తుల కోసం సుమారు 2వేల కిలోల పులిహోర ప్రసాదంతో పాటు లక్ష లడ్డూలను తయారు చేసి సిద్ధం చేశారు.
- ఉచిత దర్శనానికి వచ్చిన చిన్నారులకు (భక్తులకు కూడా) సుమారు 4 వేల లీటర్ల పాలు అందుబాటులో ఉంచనున్నారు.



అరసవల్లిలో ఇంద్రపుష్కరిణి పక్కన ఉన్న క్యూలైన్‌కు ఏర్పాటుచేసిన టెంట్లు

ప్రత్యేక ఏర్పాట్లు



రథసప్తమికి గరిష్టంగా 75 వేలకు పైగా భక్తులు ఈసారి దర్శనాలు చేసుకునే అవకాశం ఉంది. చిన్నారులు, వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేకంగా వాహనాలతో అరసవల్లి మిల్లు కూడలి నుంచి ప్రధాన ఆర్చిగేటు వరకు తీసుకురానున్నాం. అలాగే చిన్నారులకు వేడి పాలు, బిస్కెట్లతో పాటు మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలను ఉచితంగా పంపిణీ చేయనున్నాం. అన్ని శాఖల నుంచి సమన్వయంతో సప్తమిని సక్సెస్ చేయాలని భావిస్తున్నాం.

– వి.హరిసూర్యప్రకాష్, ఈఓ

సప్తమి దర్శనంతో పునర్జన్మ ఉండదు



పద్మ పురాణం ప్రకారం రథసప్తమి నాడు క్షీరాభిషేక, నిజరూపంలో ఉన్న ఆదిత్యున్ని దర్శించుకున్న వారికి పునర్జన్మ ఉండదని నానుడి. శుభకృత్ నామ సంవత్సరంలో అశ్విని నక్షత్రంలో సప్తమి రావడం ఓ ప్రత్యేకతగా చెప్పవచ్చు. క్షీరాభిషేక సేవదారుల గోత్రనామాలతో పూజలు చేస్తాం. భక్తులు కూడా సహకరించి ఎవరి దర్శన మార్గాల్లో వారు వస్తే.. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు.

– ఇప్పిలి శంకరశర్మ, ప్రధానార్చకులు

ఇలా వెళ్దాం..

శ్రీకాకుళం క్రైమ్: రథసప్తమి వేడుక సందర్భంగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయానికి జిల్లా పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణకై రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. ఈ మేరకు ట్రాఫిక్ డీఎస్పీ సీహెచ్‌జీవీ ప్రసాదరావు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.

రూట్–1: పెద్దపాడు నుంచి రామలక్ష్మణ మీదుగా వచ్చేవారు.. సూర్యమహల్–చినబరాటం –ఓబీఎస్ జంక్షన్–జెడ్పీ ఆఫీస్–సంతోషి మాత గుడి–వాంబే కాలనీ మీదుగా 80 ఫీట్ రోడ్డు పార్కింగ్ వద్దకు చేరి అక్కడ నిర్దేశించిన ప్రదేశాల వద్ద వాహనాలు పార్కింగ్ చేసి దర్శనానికి వెళ్లాలి.

రూట్–2: నవభారత్, బాలభారత్ మీదుగా టౌన్‌లోకి వచ్చేవారు. గుజరాతీపేట–7 రోడ్ల కూడలి – పందుంపుల్ల కూడలి – ఓబీఎస్ జంక్షన్ – జెడ్పీ ఆఫీస్ – సంతోషిమాత గుడి – వాంబే కాలనీ మీదుగా 80 ఫీట్ రోడ్డు పార్కింగ్ వద్దకు చేరి వాహనాల పార్కింగ్ చేసి దర్శనానికి వెళ్లవచ్చు.

రూట్–3: కొత్తరోడ్డు, బలగ జంక్షన్ మీదుగా టౌన్‌లోకి వచ్చేవారు.. ఆర్టీసీ కాంప్లెక్సు – అంబేడ్కర్ జంక్షన్ – డేఅండ్‌నైట్ జంక్షన్ – ఏడు రోడ్ల కూడలి – పందుంపుల్ల జంక్షన్ – ఓబీఎస్ జంక్షన్ – జెడ్పీ ఆఫీస్ – సంతోషిమాత గుడి – వాంబే కాలనీ మీదుగా 80 ఫీట్ రోడ్డు పార్కింగ్ వద్దకు చేరి వాహనాలు పార్కింగ్ చేసి దేవాలయానికి వెళ్లవచ్చు


రూట్–4: గార, శ్రీకూర్మం మీదుగా వచ్చేవారు.. వాడాడ జంక్షన్ వద్ద నిర్దేశించిన ప్రదేశాలలో వాహనాల పార్కింగ్ చేసి దైవ దర్శనానికి వెళ్లవచ్చు

ఇటు రావద్దు: అరసవల్లి గ్రామం వైపునకు ఏ వాహనములకూ అనుమతి లేదు.

ఇలా బయటకు..

దర్శనం అనంతరం భక్తులు 80 ఫీట్ రోడ్డు పార్కింగ్ నుంచి అరసవల్లి మిల్ జంక్షన్ నుంచి ఉమెన్స్ కాలేజీ మీదుగా సూర్యమహల్ చేరి రామలక్ష్మణ మీదుగా పెద్దపాడు వైపు వెళ్లవచ్చు.

పార్కింగ్ స్థలం : భక్తుల వాహనాల పార్కింగ్‌నకు 80 ఫీట్ రోడ్డు వద్ద కేటాయించారు. ఈ ఆంక్షలు శుక్రవారం రాత్రి నుంచి శనివారం అర్ధరాత్రి వరకు ఉంటాయి.



రథసప్తమి వేడుకల రూట్‌మ్యాప్

ఉత్తమ సేవలకు గుర్తింపు

గణతంత్ర వేడుకల సందర్భంగా పలువురు అధికారులు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. - శ్రీకాకుళం (పీఎన్ కాలనీ)



ఎ. సింహాచలం, పి.సూరి, కె. భారతి, భార్గవచంద్ర దాస్, గిరీష్‌కుమార్ పట్నాయక్, పి. కిరణ్, ఎ. లక్ష్మీప్రసన్న, బి. ప్రసాదరావు, పి. సరోజిని, డి.రమణమూర్తి, డి. తిరుమలరావు (వంశధార ప్రాజెక్ట్ ఎస్ఈ), జీవీ చిట్టిరాజు (డ్వామా పీడీ), ఐవీ సుబ్రహ్మణ్యం (నెరెడ్‌కాప్ జిల్లా మేనేజర్), ఎం.కిరణ్‌కుమార్ (మెప్మా పీడీ)

కె. శరత్‌బాబు, ఎంఎం నాయక్, ఎం. శ్రావణి, సీహెచ్ రామమోహనరావు, సీహెచ్ ముఖలింగం, సీహెచ్ వెంకటేష్, కె. గాయత్రి, బి. లోకనాథం, కె. కృష్ణారావు, కె. ఆదినారాయణ, జి. తిరుమలరావు, జి. లోకేష్, ఎస్. నవీన్, కె. సంతోష్‌కుమార్

కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా రిజిస్ట్రార్ కె. మన్మథరావు

బి. మోహనరావు, ఎస్. నవీన్‌కుమార్, ఎం. శ్రీనివాసులునాయుడు, బి. అన్నపూర్ణ, పి. జనార్దన, పి. పూర్ణారావు, డీవీ రమణమూర్తి, పి.నారాయణరావు, ఎం. ఆదెన్న, పి. ఢిల్లీరావు, ఎ. తిరుమలేశ్వరరావు, ఎస్‌కే షమ్మీవుల్లా, డి. సురేష్‌రావు, టి. నరసింగరావు, ఎం. మధుసూదనరావు, ఎం. ఉమామహేశ్వరరావు, బి. ఉదయ్‌కుమార్

బి. రమేష్, ఎం. ప్రవల్లిక, ఎ. విజయ్‌కుమార్, టి. సత్యమూర్తి, జి. ప్రేమ్‌కుమార్, టి. నాగేశ్వరరావు, ఎస్. మురళీధరరావు, జి. సంతోష్‌కుమార్, కె. సూర్యకుమారి, టి. రేవతి, కె. దాలినాయుడు, బి. శ్రీరామమూర్తి, డి. శ్రీనివాసు, జి. శ్రీనివాసరావు, కె. జానకి రామ కృష్ణారావు, కె. విశ్వనాథం, ఎస్‌కే రహీమ్

బి. పార్వతి, ఎం. రవికుమార్, ఎ.నాగలక్ష్మి, డి.సంతోష్‌కుమార్, బి. భాస్కరరావు, పి. మోహనరావు, బి.జి.మనోహర్, ఎ. మనోజ్‌కుమార్, వి. సుజాతకుమారి, ఎస్. నాగభూషణం, ఎస్.లక్ష్మి, పీవీ గంగాధరరావు, డీపీ రంగారావు, పి. రాఘవేంద్ర, ఎం. జనప్రియ, పి.యశ్వి, జె. ప్రకాష్

ఎస్. గౌరీకృష్ణ, డి. త్రినాథరావు, ఎం.అనిల్‌కుమార్, ఎస్.రాజ్‌కుమార్, ఎ.కృష్ణకుమారి, బి.రవికుమార్, పి. చిన్నమ్మ, కె. మధుబాబు, పి.యతిరాజులు, పి. గోవిందమ్మ, ఎన్. సత్యదేవ్, బి. మల్లిబాబు, ఎం.జానకి, జి.రామమూర్తి, ఎంకే శేఖర్, జీవీ భాస్కరరావు, బి. చంద్రశేఖర్

బి. సంతోషి, బి.యుగంధర్, అజిత్‌కుమార్ మిశ్రా, తిరుపతి పట్నాయక్, సీహెచ్ శ్రీనివాసరెడ్డి, బి.మధుసూదనరావు, పి. సూర్యనారాయణ, ఆర్.నారాయణ, పి. సోమేశ్వర్, జి. తులసీదాస్, ఎంపీ రంగారావు, కె. లలితారావు, ఆర్. సతీష్‌కుమార్, వై.శ్యామలరావు, కె. సుందరరావు, మురళీకృష్ణ, జి. ముకుందరావు

ఎస్. హరిహరరావు, పి. వెంకటరాజు, ఎం. భాస్కరరావు, సీహెచ్ మహేశ్వరరావు, ఆర్. గిరిధర్, జీవీ విశ్వనాధరావు, కె. శ్రీధర్, సుధాకరరావు, కె. అప్పన్న, సంతోష్‌కుమార్, ఎస్.రాధారాణి, కె. చంద్రమౌళి, డి. దివ్య, కె. దయాసాగర్, ఎ. తిరుపతిరావు, ఎస్. ప్రదీప్‌కుమార్, ఎం. స్రవంతి

వై.పోలినాయుడు, డి. స్వర్ణలత, వి. లోకేష్‌పాల్, పి. బాలరాజు, డి. రవికుమార్, ఎస్. హరికృష్ణ, బి. జయకృష్ణ, సీహెచ్ శ్రీనివాసరావు, వి. రామారావు, పి. వెంకటరమణ, ఎ. ఉమామహేశ్వరరావు, జి. సంతోష్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎం.సుధారాణి, ఎస్.సుశీల, సునీతా పట్నాయక్, ఆర్.వెంకటరావు

డి. మోహనరావు, త్రినాథరావు, టి. శ్రీను, టి. శ్రీలత, ఎం. భారతమ్మ, ఎస్. ఉదయ్‌భాస్కర్, ఎల్. అప్పారావు, బి. నర్సింహమూర్తి, ఎస్. దానకర్లు, ఎ. అరుణమణి, జి. కీర్తి, ఎన్. మంగమ్మ, జి. రాధిక, పి. శ్రీనివాసరావు, డి. గునాలు, ఎస్. శరత్‌కుమార్, ఎ. చక్రధర్

ఎస్. ఢిల్లేశ్వరరావు, ఎల్. రాజ్యలక్ష్మి, ఎ. మాణిక్యాలరావు, ఎస్. మధుసూదనరావు, వి. సీతారాం, బి. లలితారాణి, పి. తాతాచార్యులు, కె. కమల్‌హాసన్, కె. ఇందిర, ఎ. శ్రీనివాసరావు, వి. జ్యోతిలక్ష్మి, ఎం. సాయిప్రసాద్, పి. సావిత్రి, కె.రమణమ్మ, ఎ. లక్ష్మణరావు, మధుసూదన పాణిగ్రాహి, కె. రాంబాబు

బి. గురునాథరావు, వీవీఎస్ నారాయణ, కిల్లాడ రాజు, కె. పుణ్యవతి, బి. వరలక్ష్మి, వీజేకే శర్మ, ధర్మరాజ్ పాత్రో, ఎం. ఈశ్వరరావు, బాలరామకృష్ణ, ఎ. శ్రీనివాసరావు, కె. ముఖర్జీ, టి. కుసుమకుమార్, బి. జ్యోతి, బి. మురళి, కె. ఢిల్లేశ్వరరావు, బి. స్వప్నదేవి, కె. ఆదిలక్ష్మి

కె. చంద్రశేఖర్, పి. సతీష్, చీడివలస సచివాలయం తరఫున..., పాత నౌపడ సచివాలయం తరఫున..., డీఎం రావు, ఐజే రావు, డీవీ రాజు, పి. రూప్సీ, డి. లక్ష్మణరావు, ఎ. గీత, వై. హిమబిందు, టి. మాధవరావు, పి.సాయికుమార్, టి. పాపారావు, పి. శిరీషాపాల్, కె. హైమావతి

కె. శ్రీనివాసరావు, కె. శ్రీనివాసరావు, బి. లోకనాథం, వి. జగన్మోహననాయుడు, సీహెచ్ నాగేశ్వరరావు, బుజ్జిబాబు, శివప్రసాద్, రూప్సీ, యామిని, ఎస్. ఆనందరావు

వేడుకగా శ్రీపంచమి పూజలు

జిల్లావ్యాప్తంగా గురువారం శ్రీపంచమి పూజలు ఘనంగా నిర్వహించారు. సరస్వతీదేవి పుట్టిన రోజు కావడంతో చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. పలుచోట్ల అమ్మవారికి హోమాలు, అర్చనలు జరిపించారు.

– శ్రీకాకుళం కల్చరల్



చిన్నారితో అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు



సరస్వతీదేవిగా విజయదుర్గ

రాజ్యాంగ స్ఫూర్తితో జనరంజక పాలన



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కులమతాలకు అతీతంగా భారతీయులందరికీ పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం అని, అందుకు అనుగుణంగా విలువలకు కట్టుబడి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షురాలు, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి అన్నారు. శ్రీకాకుళం నగరంలో జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం రిపబ్లిక్‌డే సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలను సామాజిక, ఆర్థిక, రాజకీయ పరంగా చైతన్యవంతులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగానే అడుగులో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. అంబేడ్కర్ ఏ లక్ష్యాలతో రాజ్యాంగాన్ని రూపొందించారో ఆ దిశగానే సీఎం జగన్ పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం.వి.పద్మావతి, ఎన్ని ధనుంజయరావు, పొన్నాడ రుషి, ఎం.వి స్వరూప్, చౌదరి సతీష్, సురంగి మోహనరావు, చల్లా అలివేలు మంగ, సుగుణారెడ్డి, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, అలపాన త్రినాథరెడ్డి, కింతలి రమేష్‌బాబు, పైడి చందు, గుడ్ల మల్లేశ్వరరావు, కనపల తేజ, సీపాన రామారావు, ఎ.రాధా పాల్గొన్నారు.



శ్రీకాకుళం క్రైమ్: జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక



శ్రీకాకుళం పాతబస్టాండ్: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ నవీన్



అరసవల్లి: జెడ్పీ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సిఈవో వెంకట్రామన్



ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు



శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కోర్టులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా



ఎచ్చెర్ల క్యాంపస్: అంబేడ్కర్ వర్సిటీలో సెల్యూట్ చేస్తున్న వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు



గార: జైలులో ఖైదీలకు మిఠాయిలు పంచుతున్న సూపరింటెండెంట్ ఎస్.నబీఖాన్

శ్రీముఖలింగం అర్చక సంఘం అధ్యక్షుడు పెద్ద లింగన్న మృతి

జలుమూరు: శ్రీముఖలింగం అర్చక సంఘం అధ్యక్షుడు, పాలక మండలి సభ్యుడు తమ్మన్నగారి పెద్ద లింగన్న(65) గురువారం వేకువజామున తన నివాసంలో మృతి చెందారు. ఈయనకు భార్య వెంకట లక్ష్మీ,కుమారుడు ఉపేంద్ర, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈయన మృతి పట్ల ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24కి. 10గ్రా.)	54,930-00
బంగారం(22కి. 10గ్రా.)	50,350-00
వెండి (కిలో)	74,500-00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 547.00
విజయనగరం	రూ. 551.00
శ్రీకాకుళం	రూ. 551.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹120	₹195	₹ 215

సాక్షి క్లాసిఫైడ్స్

DISTANCE EDUCATION
■ ఆంధ్ర యూనివర్శిటి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A., అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఎగ్జామ్ డేట్ అక్టోబర్ / నవంబర్. ఫోన్: 73862 63237, 90590 86040 [V- 1713]

COACHING CENTER
■ PANCHAYAT SECRETARIES & SSC MTS (9 to 12 pm & 5 to 8 pm) and EAMCET (2 to 5 pm). New Batches from 30.01.2023. SURYA ACADEMY, Kota Jn., VZM. Ph: 99490 03295 [V- 1716]

PLOT FOR SALE
■ శ్రీకాకుళం సిటీ జెమ్స్ హాస్పిటల్ రాగోలు దగ్గరలో అన్ని (SUDA & RERA) అనుమతులతో కూడిన PLOTS అమ్మకానికి కలవు. BANK LOAN FACILITY సంప్రదించండి. 8897711559, 9337860588 [S-1156416]

SERVICES
■ పర్సనల్, బిజినెస్, ప్రాపర్టీ, ల్యాండ్స్ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్ చేసుకొని అతి తక్కువ వడ్డీకి, వారం రోజులలో రుణం ఇవ్వబడును. ఏజెంట్స్ కావలెను. సంప్ర॥ 7836035286, 8901923173. [W-775803]

ఆయుర్వేదం
■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్రః 9603055647, 7995392747 [G-932]

WANTED
■ విశాఖపట్నం ఇస్కాన్ టెంపుల్ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ 25 మంది కావలెను. 5'.6" ఎత్తు, 10 పాస్ / ఫెయిల్ ఉచిత నివాసం, భోజనం, జీతం: 15,000/- PF & ESI ✆ 70939 31732 [B-1226255]

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను, ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. ఫోన్: 7995365999. [HA-743]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.